TG/TEL/25/A3731
# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-94 పేజీలు:-4 గురువారం 12- 03 - 2026 వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## నియామకంలో తన ప్రమేయం ఉండాల్సిందే



- ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీ నియామకం
- ఈ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్
- "అతను ప్రశాంతంగా జీవించలేడు" అంటూ ఘాటు హెచ్చరిక

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ఎంపికైన మొజ్తబా ఖమేనీని లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## ఇరాన్‌పై అమెరికా యుద్ధంతో ప్రయోజనం పొందుతున్న దేశం రష్యా



- పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచంలో ఇంధన ధరలు భారీగా పెరుగుతున్నాయన్న అధ్యక్షుడు
- ఈ యుద్ధం వల్ల గెలిచిన వారెవరైనా ఉన్నారా అంటే అది రష్యా మాత్రమేనని వ్యాఖ్య
- బ్రస్సెల్స్‌లో ఈయూ రాయబారుల సమావేశంలో ఈయూ అధ్యక్షుడు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల ప్రయోజనం పొందుతున్న ఏకైక దేశం రష్యా అని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా అన్నారు. పశ్చిమాసియా మిగతా 2లో

## గల్ఫ్ ఫ్యూచర్ డిసైడ్ చేసేది మీరు కాదు.. మేమే: ఇరాన్



- యుద్ధానికి సంబంధించి ఇరాన్ ఎక్కడా తగ్గడం లేదు. ఇరాన్ ప్రధానమైన నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లతో పాటు కీలకమైన స్థావరాలను నాశనం చేశామని, యుద్ధం ముగింపు ఒక్కటే మిగిలి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు ప్రకటనలపై ప్రకటనలు చేస్తుంటే.. ఇరాన్ మాత్రం అందుకు ధీటుగా బదులిస్తోంది.

యుద్ధానికి సంబంధించి ఇరాన్ ఎక్కడా తగ్గడం లేదు. ఇరాన్ ప్రధానమైన నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లతో పాటు కీలకమైన స్థావరాలను నాశనం చేశామని, మిగతా 2లో

## రైతులు, బీజేపీ నేతల అరెస్టు అక్రమం, విడుదల చేయకపోతే
# తీవ్ర పరిణామాలు



- కెనాల్ పనులను పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే అరెస్ట్ చేయడం అక్రమమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు
- రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ నాయకులను స్టేషన్ కు తరలించడం సరికాదని, తక్షణమే రైతులను, నేతలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే అరెస్ట్ చేయడం అక్రమమని కేంద్ర మంత్రి మిగతా 2లో

## గ్రామీణాభివృద్ధి, చిన్నారుల
# సంక్షేమానికి ప్రాధాన్యం

**అవకాశం ఉన్నచోట భవనాలు నిర్మించండి**

**అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు..**

- రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో శాశ్వత భవనాలు లేని గ్రామ పంచాయతీలు అన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలని ఆ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేక్‌లతో కలిసి ఆయా శాఖల సమావేశాలు నిర్వహించారు.
- స్థలాలు అందుబాటులో ఉన్నచోట తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని సూచించారు.
- అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.
- చిన్నారుల మెదడు బలంగా ఎదిగేందుకు అవసరమైన పౌష్టిక ఆహారంతో పాటు బోధనా పద్ధతులతో వారికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు.
- ఉపాధి కల్పించే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు రూపొందించాలని, గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఎంఓయూ కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించి అందుకు అనుగుణంగా ఏటీసీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని సూచించారు.



క్యూర్, ప్యూర్, రేర్ పాలసీకి అనుగుణంగా వచ్చే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని, స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో శాశ్వత భవనాలు లేని గ్రామ పంచాయతీలు అన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలని ఆ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ ద సీఎం భట్టి విక్రమార్క అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేక్‌లతో కలిసి మిగతా 2లో

## దానం, కడియంకు ఊరట..
## స్పీకర్ సంచలన తీర్పు




- తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెల్లడించారు.
- రాజకీయ ఉత్కంఠకు తెరదించుతూ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు క్లీన్ చిట్ ఇచ్చారు.
- పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పు వెల్లడించారు.
- ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలు పార్టీ మారారు అనడానికి సరైన ఆధారాలు లేవని స్పీకర్ ప్రకటించారు.

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెల్లడించారు. రాజకీయ ఉత్కంఠకు తెరదించుతూ ఎమ్మెల్యేలు మిగతా 2లో

## ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేయడంలో
# కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..!

**గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి**

- యుద్ధ క్షేత్రంలో చిన్నపిల్లలు, సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నారని హరీశ్ ఆవేదన
- ఈ అశాంతి త్వరగా ముగిసిపోవాలని ఆకాంక్షించిన మాజీ మంత్రి
- యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్న హరీశ్



గల్ఫ్ దేశాల్లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ శాంతికి ముప్పుగా మారడమే కాకుండా, అక్కడున్న భారతీయులు, తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మిగతా 2లో

## నిరుపయోగంగా పర్యాటక శాఖ బస్సులను ఉంచొద్దు



- ఆయా రాష్ట్రాల విధానాల అధ్యయనం
- టూరిజం బస్సుల వివరాలపై మంత్రి ఫైర్
- రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ లోని మిగతా 2లో

## దేశాల్లో చిక్కుకున్న భారతీయుల రక్షణే
# తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం

**యుద్ధం పేరుతో కాంగ్రెస్ నన్ను దూషిస్తోంది.**

- కేరళ పేరు మార్పుపై హర్షం..
- పశ్చిమాసియా దేశాల్లో కొనసాగుతోన్న యుద్ధాన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ తనను దూషిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.
- గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.




పశ్చిమాసియా దేశాల్లో కొనసాగుతోన్న యుద్ధాన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ తనను దూషిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కేరళ లోని కొచ్చిలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ..

## తెలంగాణ నూతన గవర్నర్‌గా
# శివప్రతాప్ ప్రమాణం



- తెలంగాణ నూతన గవర్నర్ గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.
- ప్రమాణ స్వీకారానికి ముందు వందేమాతరం, జనగణమన ఆలపించారు.

తెలంగాణ నూతన గవర్నర్ గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ అంటేనే
# మాయగాళ్ల పార్టీ

- కాంగ్రెస్ పార్టీ అంటేనే మాయగాళ్ల పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు.
- ముఖ్యంగా ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్లలో వెయ్యి మంది పేదల ఇళ్లను ప్రభుత్వం కూలగొట్టిన ఘటనపై ఆయన మండిపడ్డారు.
- భూదాన్ భూముల్లో ఇళ్లు కట్టుకున్న పేదలను బలవంతంగా గెంటేసిందని, గతంలో అదే భూదాన్ భూముల్లో కొంతభాగాన్ని నాటి కాంగ్రెస్ ని ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులపరం చేసిందని ఆరోపించారు
- కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే.. వాస్తవానికి వెలుగుమట్లలో ఇండ్లు కూలగొట్టిన ప్రాంతంలోని భూములు భూధాన్ భూములు.
- 1950ల్లో ఆచార్య వినోభాబావే నాయకత్వంలో జరిగిన భూదానోద్యమంలో పలువురు దాతలు భూములు దానం చేశారు.

**ఒక్క హైదరాబాద్‌లోనే లక్షన్నర మందికి పట్టాలు అందజేసినం.**

**కాంగ్రెస్ పార్టీపైన, వారి సర్కారుపైన విమర్శలు గుప్పించారు.**



కాంగ్రెస్ పార్టీ అంటేనే మాయగాళ్ల పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన..కాంగ్రెస్ పార్టీపైన, వారి సర్కారుపైన విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్లలో వెయ్యి మంది పేదల ఇళ్లను ప్రభుత్వం కూలగొట్టిన ఘటనపై ఆయన మండిపడ్డారు. భూదాన్ భూముల్లో ఇళ్లు కట్టుకున్న మిగతా 2లో

## విశారదన్‌ను ఎక్కడకు
# తీసుకెళ్లారో తెలియదు



- అడిగే వాళ్లు లేరనుకుంటున్నారా..?
- వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కూల్చిన చోటే కొత్త ఇళ్లు కట్టించి ఇవ్వాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.
- వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ జాగృతి కార్యాలయంలో దీక్ష కొనసాగించారు.

వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కూల్చిన చోటే కొత్త ఇళ్లు కట్టించి ఇవ్వాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మిగతా 2లో

## నియామకంలో తన ప్రమేయం ఉండాల్సిందె

డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. "అతను ప్రశాంతంగా జీవించగలడని నేను అనుకోవడం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి తర్వాత ఆయన కుమారుడైన 56 ఏళ్ల మొజ్తబా ఖమేనీని కొత్త అధినేతగా ఎన్నుకున్నారు. ఈ నిర్ణయంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇరాన్ ఈ నాయకుడిని ఎన్నుకోవడంపై నేను సంతోషంగా లేను. అతను ప్రశాంతంగా బతకలేడు" అని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ నియామక ప్రక్రియలో వెనెజువెలా తరహాలోనే తన ప్రమేయం కలిగి ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాదు, ఖమేనీ విధానాలు గత పాలకుల మాదిరే కొనసాగితే ఐదేళ్లలో మరో యుద్ధం తప్పదని ట్రంప్ హెచ్చరించారు. "ఆ పదవిలో కొనసాగాలంటే అతను మా అనుమతి తీసుకోవాలి. లేకపోతే ఎక్కువ కాలం ఉండలేడు" అని ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ వ్యాఖ్యానించారు.

## ఇరాన్‌పై అమెరికా యుద్ధంతో ప్రయోజనం పొందుతున్న దేశం రష్యా

ఉద్రిక్తతల వల్ల ప్రపంచంలో ఇంధన ధరలు భారీగా పెరుగుతున్నాయని అన్నారు. దీని వల్ల ఈ యుద్ధం వల్ల గెలిచిన వారెవరైనా ఉన్నారా అంటే రష్యా మాత్రమే అన్నారు. బ్రస్సెల్స్‌లో ఈయూ రాయబారుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉక్రెయిన్‌పై రష్యా నాలుగేళ్లుగా యుద్ధం చేస్తోందని, ఈ యుద్ధాన్ని కొనసాగించడానికి తాజా ఇంధన ధరల పెరుగుదల మంచి ఆర్థిక వనరుగా మారిందని అన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల పైనే ప్రధాన దృష్టి ఉండటంతో ఉక్రెయిన్‌పై కొంత శ్రద్ధ తగ్గిందని అన్నారు. తద్వారా రష్యా ప్రయోజనం పొందుతోందని అన్నారు. అంతర్జాతీయ చట్టాలను అమెరికా సవాల్ చేస్తోందని, వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఈయూపై ఉందని ఆంటోనియా కోస్టా పేర్కొన్నారు.ఈ అంశంపై చర్చించేందుకు పశ్చిమాసియాలో భాగస్వామ్య పక్షాలన్నీ ఒకే తాటిపైకి రావాల్సి ఉందని అన్నారు. బాంబుల ద్వారా స్వేచ్ఛ, మానవ హక్కులు సాధించలేమని అన్నారు. అంతర్జాతీయ చట్టాల ద్వారానే ఇది సాధ్యమని అన్నారు. ఈ పరిస్థితులు మరింత తీవ్రరూపం కాకుండా చూడాలని లేదంటే పశ్చిమాసియా, యూరప్‌తో పాటు ఇతర ప్రాంతాలకు కూడా ముప్పేనని అన్నారు.

## గల్ఫ్ ఫ్యూచర్ డిసైడ్ చేసేది మీరు కాదు.. మేమే: ఇరాన్

యుద్ధం ముగింపు ఒక్కటే మిగిలి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు ప్రకటనలపై ప్రకటనలు చేస్తుంటే.. ఇరాన్ మాత్రం అందుకు ధీటుగా బదులిస్తోంది. తమకు ఏమీ కాలేదని, ఇక నుంచి తమ నుంచి ఎదుర్కోబోయే పరిణామాలను ప్రపంచం చూడబోతుందనే అర్థం వచ్చేలా ఇరాన్ కౌంటర్ల మీద కౌంటర్లు ఇస్తోంది. తమను తక్కువగా అంచనా వేయొద్దని ట్రంప్‌కు నేరుగా వార్నింగ్ కూడా ఇచ్చింది. తమతో యుద్ధాన్ని ముగించేది మీరు కాదని, ఆ యుద్ధానికి ముగింపు తామిస్తామంటూ స్పష్టం చేసింది. ' యుద్ధం ముగించేది మీరు కాదు. మేం. గల్ఫ్? ఫ్యూచర్ డిసైడ్ చేసేది కూడా మేమే. మీపై(అమెరికా-ఇజ్రాయెల్) దాడులు చేస్తూనే ఉంటాం' అని ఇరాన్ హెచ్చరించింది. కాగా, ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందన్నారు. ఇరాన్‌పై తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధిండానికి చాలా చేరువలో ఉన్నామన్నారు. మరోవైపు అంతర్జాతీయంగా చమురు సరఫరాకు సంబంధించి ఇరాన్‌ను హెచ్చరించారు. అంతర్జాతీయంగా చమురు సరఫరాలో అంతరాయం కలిగిస్తే ఇరాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని వార్నింగ్ ఇచ్చారు. అమెరికా, ఇజ్రాయెల్‌లు సంయుక్తంగా ఇరాన్‌పై చేస్తున్న యుద్ధంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ యుద్ధంతో ప్రపంచ చమురు సరఫరాపై ప్రభావం ఉంటుందన్నారు. యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం 30 రోజుల్లో హర్మూజ్ జలసంధి పూర్తిగా మూతబడిపోతుందని, అదే గనుక జరిగితే ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభం తప్పదని వార్నింగ్ ఇచ్చారు

## రైతులు, బీజేపీ నేతల అరెస్టు అక్రమం, విడుదల చేయకపోతే తీవ్ర పరిణామాలు

బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ నాయకులను స్టేషన్‌కు తరలించడం సరికాదని, తక్షణమే రైతులను, నేతలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్ద లింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కెనాల్ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ, రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులెందుకు ప్రారంభించలేదని నిలదీశారు.కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరందేదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రంగ నాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అంటూ విరుచుకుపడ్డారు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాలతో వరుసగా రైతులు పంటలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే రంగ నాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుండి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కెనాల్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## దానం, కడియంకు ఊరట.. స్పీకర్ సంచలన తీర్పు

దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు క్లీన్ చిట్ ఇచ్చారు. పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పు వెల్లడించారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలు పార్టీ మారారు అనడానికి సరైన ఆధారాలు లేవని స్పీకర్ ప్రకటించారు. అనంతరం, ఇద్దరిపై వేసిన రెండు పిటిషన్లకు డిస్మిస్ చేశారు. దీంతో ఇప్పటివరకు పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఇంతటితో స్పీకర్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుకు తెరపడింది. కాగా, పార్టీ ఫిరాయింపుల కేసులో ఇప్పటికే ఈ కేసులో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. రేపటి వరకు ఫిరాయింపు కేసులో ఏదో ఒకటి తేల్చాలని గతంలో సుప్రీంకోర్టు గడువు విధించింది. సుప్రీంకోర్టు డెడ్ లైన్ నేపథ్యంలో నేడు స్పీకర్ తీర్పును వెల్లడించారు. మరోవైపు.. తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్‌కు చెప్పుడం కొసమెరుపు. ఈ నేపథ్యంలో స్పీకర్ తీర్పుపై పిటిషనర్లు మరోసారి కోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్టు సమాచారం. ఇక, స్పీకర్ తీరుపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందిస్తూ..'స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నాను. పార్టీ ఫిరాయిస్తే షోకాజ్ నోటీసులు ఇవ్వాలి. కానీ, నాకు పార్టీ ఎకాజ్ నోటీసులు ఇవ్వలేదు' అని చెప్పుకొచ్చారు.మరోవైపు.. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ..'స్పీకర్ పరిధిలో నేను ఏ తప్పు చేయలేదు. కేసీఆర్ అంటే అపారమైన గౌరవం ఉంది. నన్ను కేసీఆర్ ప్రశ్నించాలి. కౌశిక్ రెడ్డికి ఏం సంబంధం?. అసెంబ్లీలో బీఆర్ఎస్ నాకు ఎలాంటి విప్ జారీ చేయలేదు. కేసీఆర్ నన్ను వివరణ అడగలేదు. నేను బీఆర్ఎస్ మెంబర్‌షిప్ వదులుకోలేదు.. ఎక్కడా తీసుకోలేదు అని వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ ప్రమాణం

సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.ప్రమాణ స్వీకారానికి ముందు వందేమాతం, జనగణమన ఆలపించారు. అనంతరం శివప్రతాప్ శుక్లాతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. శివప్రతాప్.. తెలంగాణ గవర్నర్ గా తన బాధ్యతలను శ్రద్ధతో నిర్వహిస్తానని తెలుగులో ప్రమాణం చేశారు.ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకూ రాష్ట్రానికి గవర్నర్ గా ఉన్న జిష్ణుదేవ్ వర్మ ఉండగా.. ఆయన్ను రాష్ట్రపతి మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీ చేసిన విషయం తెలిసిందే.తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు. లోక్‌భవన్ వేదికగా గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్, మంత్రులు, మండలి చైర్మన్ హాజరయ్యారు.

## విశారదన్‌ను ఎక్కడకు తీసుకెళ్లారో తెలియదు

కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ జాగృతి కార్యాలయంలో దీక్ష కొనసాగించారు. రాత్రి ఖమ్మంలో నిరాహార దీక్ష ప్రారంభించగా.. పోలీసులు మంగళవారం ఉదయం అరెస్ట్ చేసి హైదరాబాద్ తరలించారు. వెలుగుమట్లలో కూల్చిన ఇళ్ల స్థానంలోనే కొత్త ఇళ్లు కట్టిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వాలని.. అప్పటివరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని చెప్పారు. భూదాన్ భూములను ఆక్రమించుకునే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని నిలదీశారు. ఈ రాష్ట్రంలో పేదల భూములను ప్రభుత్వమే కబ్జా చేస్తున్నదని అన్నారు. వెలుగుమట్లలో భూముల రేట్లు పెరగటంతో పేదల ఇళ్లు కూల్చి ఆ స్థలాన్ని పెద్దలకు కట్టబెట్టే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. రాజ్యాంగం పట్టుకొని మాట్లాడే రాహుల్‌గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. వెలుగుమట్ల వ్యవహారంలో వాస్తవాలను తెలుసుకోవాలన్నారు. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు, సీఎం వెంటనే స్పందించాలన్నారు. పేదవాళ్లకు ఇచ్చిన భూమిలో ప్రభుత్వం, కలెక్టర్ కర్కషంగా వ్యవహరించారని.. టెన్త్, ఇంటర్ ఎగ్జామ్స్ ఉండే ఇలాంటి సమయంలో అర్ధరాత్రి బుల్డోజర్లతో 750 ఇళ్లను కూలగొట్టారని అన్నారు. విద్యార్థుల హాల్ టికెట్లు ఉన్న ఇళ్లను కూడా కూల్చేశారని.. ఇప్పుడు ఆ విద్యార్థులు ఎగ్జామ్స్ ఎలా రాయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులందరినీ అంబేద్కర్ భవన్‌లో పెట్టారని.. ఒక పశువు కొట్టంలోకి వారందరినీ తోలినట్లు తోలారని.. అక్కడ పిల్లలకు దద్దుర్లు వస్తున్నాయని.. వారి ఆరోగ్యం పాడయ్యే పరిస్థితి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులంతా కూలీ పని చేసుకునే వాళ్లేనని.. ఎన్నో ఏళ్లు కష్టపడి ఇళ్లు కట్టుకుంటే నిమిషాల్లో కూల్చేశారని.. వారి పరిస్థితి చూస్తుంటే చాలా ఆవేదన కలిగిందన్నారు.

# గ్రామీణాభివృద్ధి, చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యం

ఆయా శాఖల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, స్థలాలు అందుబాటులో ఉన్నచోట తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. చిన్నారుల మెదడు బలంగా ఎదిగేందుకు అవసరమైన పౌష్టిక ఆహారంతో పాటు బోధనా పద్ధతులతో వారికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు.ఉపాధి కల్పించే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు రూపొందించాలని, గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఎంఓయూ కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించి అందుకు అనుగుణంగా ఏటీసీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని సూచించారు. క్యూర్, ఫ్యూర్, రేర్ పాలసీకి అనుగుణంగా వచ్చే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని, స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే జరగాలని ఈ క్రమంలో ఏజెన్సీలకు ఐటీడీఏల నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని వారిని ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీసీఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, మహిళా, శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, దివ్య దేవరాజ్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, గృహ నిర్మాణ శాఖ సెక్రటరీ గౌతం, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.కోట్లాది ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన శాఖలు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కలు పేర్కొన్నారు.ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం ఈ శాఖలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై భట్టి విక్రమార్క, సీతక్కల ఆధ్వర్యంలో ప్రీ బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరై బడ్జెట్ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవనాల నిర్మాణం వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయనున్నామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన సేవలు అందేలా అవసరమైన నిధులు సమకూర్చే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న అంశాలని మంత్రులు స్పష్టం చేశారు. ముఖ్యంగా చిన్నారుల సంక్షేమం, పోషకాహార కార్యక్రమాల అమలుకు గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే మరింత ఎక్కువ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో అనుబంధంగా కొత్త అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. చిన్నారుల విద్య, పోషణ, సంరక్షణ ఒకే వేదికపై అందేలా ఈ కేంద్రాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉండేలా రాష్ట్రం నుంచి అవసరమైన నిధులు కేటాయించి పథకం అమలు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, చిన్నారుల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకనుగుణంగా ఆయా శాఖలకు బడ్జెట్ కేటాంపులుంటాయని మంత్రులు తెలిపారు.సుదీర్ఘంగా చర్చించారు.ఈ మిషన్ ద్వారా రాబోయే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, 40,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం వనరులను వెలికితీయడమే కాకుండా, వాటికి విలువ జోడించడం (వాల్యూ ఎడిషన్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలోని వనరులపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా, రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని అధికారులు సీఎంకు వివరించారు. వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ఖనిజాలు ఉన్నట్లు తెలిపారు. ఈ బీచ్ సాండ్ మినరల్స్ నుంచి వచ్చే ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఫార్మా రంగాలతో పాటు ఏరోస్పేస్, రక్షణ, శస్త్రచికిత్స పరికరాలు, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల విడిభాగాల తయారీ వంటి అత్యంత కీలకమైన పరిశ్రమలకు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఈ ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకునేందుకు రాష్ట్రంలో మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. శ్రీకాకుళంలో టైటానియం పార్క్ (ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం), అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్ (ఏడాదికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం), మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్‌లను ఏర్పాటు చేయాలని తమ ప్రతిపాదనలను సీఎం ముందుంచారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, గనులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం ప్రారంభమయింది.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే మాయగాళ్ల పార్టీ

పేదలను బలవంతంగా గెంటేసిందని, గతంలో అదే భూదాన్ భూముల్లో కొంతభాగాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులపరం చేసిందని ఆరోపించారు.కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే.. ః వాస్తవానికి వెలుగుమట్లలో ఇండ్లు కూలగొట్టిన ప్రాంతంలోని భూములు భూధాన్ భూములు. 1950ల్లో ఆచార్య వినోభాబావే నాయకత్వంలో జరిగిన భూదానోద్యమంలో పలువురు దాతలు భూములు దానం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మొత్తం లక్ష ఎకరాల భూమిని దానం చేశారు. అదేవిధంగా వెలుగుమట్లలో కూడా ఇద్దరు దాతలు 62 ఎకరాల భూమిని భూదాన్ బోర్డుకు విరాళంగా ఇచ్చారు. 1989లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేవరకు కూడా ఆ భూమి భూదాన్ బోర్డు పేరుతోనే పట్టాతో ఉంది. దాదాపు 30 ఏళ్లకుపైగా భూదాన్ బోర్డు పేరు మీద ఉన్న ఆ భూములను నాడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రైవేటు వ్యక్తుల పేర్ల మీదకు మార్చిందిః అని మండిపడ్డారు.కాంగ్రెస్ అంటేనే మాయగాళ్లు. కాబట్టి భూమిని మాయం చేసింద్రు. మిగిలిన భూమి అట్లనే ఉంది. ఆ భూమిని 2014 ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్ భూదాన్ బోర్డు 1,895 మందికి పట్టాలు చేసింది. ఆ భూమిలో గత పది పన్నెండు ఏళ్లలో దాదాపు 1000 మంది ఇళ్లు కట్టుకుని నివాసాలు ఉంటున్నరు. మధ్యలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ భూముల చుట్టుపక్కల ఆక్రమణలు జరుగుతున్నయని ఫిర్యాదులు వచ్చినయ్. అయినా తాము పరిశీలించాలని అధికారులకు చెప్పినం తప్ప ఎక్కడా పేదల ఇళ్లను కూల్చలేదు. కేసీఆర్ హయాంలో జీవో నెంబర్ 58 కింద తాము లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినం. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షన్నర మందికి పట్టాలు అందజేసినం. ఖమ్మం పట్టణంలో కూడా 58 జీవో కింద తాము మూడు వేల మందికి పట్టాలు ఇచ్చినం. ఇదేవిధంగా ప్రతినగరంలో, ప్రతి మున్సిపాలిటీలో, గ్రామీణ ప్రాంతాల్లో కూడా తాము జీవో నెంబర్ 58 కింద పట్టాలు అందించినం అని కేటీఆర్ చెప్పారు.ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు శత్రువులపై దాడి చేసినట్టు పేదల ఇండ్ల మీద దాడిచేసింది. మూడు వేలమంది పోలీసులతో పోయి పేదల మెడలు పట్టి బయటికి గెంటేసి ఇళ్లు కూలగొట్టింద్రు. ప్రజలంతాచూసింద్రు ఆ వీడియోను. ఒక అమ్మాయి అయితే మొత్తుకున్నది. 10 నిమిషాలు నా ఇల్లు చూసుకుంటా అన్నా.. ఆ తర్వాత మీరు కూలగొట్టుంద్రి అని మొరపెట్టుకున్నది. అయినా అధికారులు కరుణించలేదు. ఆఖరికి పిల్లలు వాళ్ల పుస్తకాలు, బ్యాగులు తీసుకుంటమంటే కూడా వినలేదు. మెడలు పట్టి నూకి బయట పారేసింద్రు అని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్‌చిట్ ఇవ్వడాన్ని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు.పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు. క్షేమం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.తొలుత పిఠాపురం వేదికగా రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలని భావించినప్పటికీ, ప్రతికూల వాతావరణం దృష్ట్యా వ్యూహం మార్చారు. మార్చి 14 అనేది జనసైనికులకు, వీర మహిళలకు ఒక పండగలాంటి రోజని, ఆ ఉత్సాహం తగ్గకుండా స్థానిక స్థాయిలోనే కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు .పిఠాపురంలో భారీ సభ రద్దు కావడంతో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన కార్యాలయాలు పండుగ వాతావర ణానికి సిద్ధమవు తున్నాయి. నియోజకవర్గాల వారీగా పార్టీ జెండా ఆవిష్కరణలు, సేవా కార్యక్రమాలతో ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వ పార్టీల్లో ఒకటైన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సూచనలు చేశారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేయడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..!

ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, యుద్ధ క్షేత్రంలో నిరపరాధులైన చిన్నపిల్లలు, సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ అశాంతి త్వరగా ముగిసి అంతటా శాంతి వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో జీవనోపాధి పొందుతున్న భారతీయులు, అందునా తెలంగాణ వాసులు ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటు తున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. కేవలం అంతర్జాతీయ పరిస్థితులే కాకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆయన ఈ సందర్భంగా విమర్శలు గుప్పించారు.ముస్లిం సమాజానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు అందాల్సిన నెలసరి భత్యాలను ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొడుతోందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం పేదలకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా, కాంగ్రెస్ దానిని రూ. 10 వేలకు పెంచుతామని చెప్పి ఇప్పుడు మొహం చాటేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.తెలంగాణలో రెండేళ్లు దాటినా డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ఏది? ఇది రాజ్యాంగ శూన్యత కాదా?రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.ఢిల్లీలో రాజ్యాంగం గురించి గొప్పలు చెబుతూ రాష్ట్రాల్లో మాత్రం అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీ తీరును హరీశ్ రావు తప్పుపట్టారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కించపరడం, అగౌరపరచడంలో కాంగ్రెస్, బీజేపీలు ఒకే నాణేనికి ఉన్న రెండు ముఖాలని ఆయన అభివర్ణించారు.లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పోస్టును ఏడేళ్లుగా ఖాళీగా ఉంచడాన్ని రాజ్యాంగ శూన్యత అని పీఏసీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ అనడం హాస్యాస్పదంగా ఉందని హరీశ్ రావు అన్నారు. వేణుగోపాల్ చెప్పిన మాటలు నిజమే కావచ్చు, కానీ అదే సూత్రం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వర్తించదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు కావొస్తున్నా.. ఢిల్లీలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలని గొంతు చించుకునే కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీలు తెలంగాణలో జరుగుతున్న రాజ్యాంగ ఉల్లంఘనపై ఏం సమాధానం చెబుతారు? ఇది రాజ్యాంగ శూన్యత కాదా? అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు.బీజేపీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలనే కాంగ్రెస్ కూడా తెలంగాణలో రిపీట్ చేస్తోందని, ఈ రెండు పార్టీలు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడంలో పోటీ పడుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. తమకు అనుకూలంగా ఉన్నప్పుడు ఒక మాట.. లేనప్పుడు మరో మాట మాట్లాడటం కాంగ్రెస్ నైజమని ఆయన పేర్కొన్నారు.

## దేశాల్లో చిక్కుకున్న భారతీయుల రక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం

గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. అక్కడ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల రక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. బాధితులకు సహాయం అందించేందుకు ఎంబసీలు నిరంతరం పని చేస్తున్నాయని, వారికి ఆహారం, వసతి కల్పించడంలో వెనకాడబోమని హామీ ఇచ్చారు. అక్కడ నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత కోసం సహకరిస్తున్న గల్ఫ్ దేశాధినేతలకు ఈ సందర్భంగా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలవాల్సింది పోయి, ప్రతిపక్షాలు ఈ సంక్షోభాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నాయని మండిపడ్డారు. ప్రజలు ఆపదలో చిక్కుకోవాలని, తద్వారా మోదీని విమర్శించాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ఆయన ఆరోపించారు. యుద్ధంలో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ ఆలోచన అంటూ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ యువరాజు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని, దేశ యువతపై ఆయనకు అవగాహన లేదన్నారు.కేరళ రాష్ట్రాన్ని ఇకపై అధికారికంగా 'కేరళం'గా మారుస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై మలయాళీలకు ఆయన అభినందనలు తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల రక్షణ కోసం దాదాపు 4,500 శాటిలైట్ ట్రాన్స్‌పాండర్లను అమర్చినట్లు వెల్లడించారు. కాగా, గల్ఫ్ యుద్ధం కారణంగా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలపై రాహుల్ గాంధీ నేతృత్వంలోని ప్రతిపక్షాలు పార్లమెంటులో నిరసనలు తెలుపుతున్న తరుణంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.దేశంలో గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. న్రా+,జచీ+ సంస్థలు పదిశాతం మేర ఉత్పత్తి పెంచాల్సిందిగా కంపెనీలకు ఆదేశించారు. అదేవిధంగా వంటగ్యాస్‌ను బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలుంటాయని సంస్థలకు హెచ్చరించారు. కాగా చమురు కేంద్రాలు ఇదివరకే ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాయని తెలిపారు. దేశంలో చమురు కొరత లేదని కేంద్రం స్పష్టం చేసింది. గ్యాస్ సంక్షోభం నేపథ్యంలో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్‌తో చర్చలు జరిపారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడింది. దీంతో ముంబై, బెంగళూరు లాంటి ప్రధాన నగరాల్లో హోటళ్లు మూతపడ్డాయి. దీంతో దేశంలో వంటగ్యాస్ లభ్యతపై సందిగ్ధత ఏర్పడింది. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడడంతో ఇప్పటికే పలు ప్రధాన నగరాలైన ముంబై, బెంగళూరుల తదితర నగరాల్లో హోటళ్లు మూసివేశారు.

# నిరుపయోగంగా పర్యాటక శాఖ బస్సులను ఉంచొద్దు

తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి, ఇతర ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యాటక ఆస్తుల వినియోగం, ప్రాచుర్యం, ప్రచారం, ఆదాయ మార్గాలు, హరిత హోటళ్ల నిర్వహణ, పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో సూచిక బోర్డులు, ఫుడ్ కోర్టులు, టూరిజం సమాచార కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాల స్థితిగతులపై మంత్రి సమీక్షించారు. బోటింగ్ సౌకర్యాలు, కాటేజీలు, వ్యూ పాయింట్లు, హరితహోటళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధి, బ్రాండింగ్, ప్రమోషన్, ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పర్యాటక ప్రచారంపై ఆయా రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి వాటికి ధీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు సులభంగా చేరుకునేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, సాధ్యమైనంత త్వరగా వీటిని పూర్తి చేయాలన్నారు. కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, ప్రాధాన్యతను బోర్డులపై క్లుప్తంగా వివరించాలని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు, కళాకారులను ప్రోత్సహించేందుకు పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక చేయూత అందించే దిశగా చర్యలు ఉండాలని, ప్రసిద్ధ ప్రదేశాల్లో హంపి థియేటర్లు నిర్మించాలని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా రూట్లలో నడుస్తున్న బస్సుల వివరాలను, ఆదాయంపై మంత్రి ఆరా తీశారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం పర్యాటక ప్యాకేజీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేయడంతో గణనీయంగా ఆదాయం తగ్గిందని మంత్రికి అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చెప్పగా మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి బస్సులను కొనుగోలు చేశామని, వాటిని నిరుపయోగంగా ఉంచడం వల్ల ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని, స్పెషల్ ప్యాకేజీలు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా చేపట్టిన సుమారు 84 పనుల పురోగతిపై ప్రాజెక్ట్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆధునిక పర్యాటక రంగంలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు కీలకమైన స్తంభాలుగా ఎదిగిన నేపథ్యంలో కుటుంబాలు వినూత్న అనుభూతుల కోసం, యువత సాహస క్రీడల కోసం , సామాన్య పర్యాటకులు కొత్తదనం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొంటూ అమ్యూజ్‌మెంట్ రంగంలోని జాతీ య, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రసంగించారు. స్థాని క ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, వేలాది ఉద్యోగాలను సృష్టిం చడం తద్వారా సమాజ జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంలో ఇన్వెస్టర్లకు అందిస్తున్న రాయితీలను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు.

# దాడి చేసిన వారిపై సాధారణ కేసులు

వార్త రాసిన రిపోర్టర్ పై అట్రాసిటీ కేసా

కన్నెపెల్లి అధికారులు ఇదేం తీరు

ఫైర్ అయిన జర్నలిస్ట్ సంఘాలు



**మార్చి 11 (నిజం న్యూస్):** గత రెండు రోజుల క్రితం జర్నలిస్టు మిత్రుడు మంచిర్యాల జిల్లా కన్నెపెల్లి మండలం లో అన్24ఐ లో రిపోర్టర్ గా సేవలు అందిస్తున్నారు ఈ నెల 5వ తేదీన కేజీబీవీ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం లో నాన్యత లోపించింది అధికారులు చర్యలు తీసుకువాలని వార్త రాసినందుకు కాంట్రాక్టర్, సర్పంచ్ భర్త, ఉప సర్పంచ్,2 వార్డ్ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు మరో అయిదు గురు దుండగులు రిపోర్టర్ ను చంపేస్తాం ని అంతు చూస్తాం ఎవడ్రా నిన్ను వార్త రాయమని చెప్పింది ఇసుకతోనే నిర్మాణం చేస్తాం ఎవ్వనికన్నా చెప్పుకో మాకు ఎమ్మెల్యే పెద్ద పెద్ద నాయకులు ఉన్నారని భూతులు తిడుతూ భౌతిక దాడి చేయడం శోచనీయం, దాడి చేసిందే కాక నాయకుల అండ దండలతో రిపోర్టర్ పైనే రాజ, గా అట్రాసిటీ కేసు నమోదు చేయడం విడ్డురంగా ఉంది తప్పుడు కేసులు బనాయిస్తున్న పోలీసు అధికారులపై సంబంధిత పై అధికారులు వెంటనే స్పందించాలి లేని యెడల తెలంగాణ యూట్యూబ్ డిజిటల్ న్యూస్ అసోసియేషన్ తరపున రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం నాణ్యత లోపంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ వ్యక్తి నీ ప్రశ్నిస్తే జర్నలిస్టు మిత్రుడిపై స్థానిక నాయకుడి అండదండలతో యదేచ్ఛగా జరుపుతున్న అక్రమ దందా కాంట్రాక్ట్ వ్యక్తి దాడికి పాల్పడ్డా కాంట్రాక్టు వ్యక్తి మరియు వారి యొక్క సిబ్బంది పై వెంటనే చట్టరీత్యా తగు చర్య లు తీసుకోవాలని ఇట్టి విషయమై తెలంగాణ యూట్యూబ్ డిజిటల్ మీడియా న్యూస్ ఛానల్ అసోసియేషన్ తరపున దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే జర్నలిస్టు మిత్రుడికి తగు న్యాయం చేకూర్చాలని సూచిస్తున్నాం రాజకీయ నాయకుడికి కొమ్ముకాసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని అసోసియేషన్ హెచ్చరించారు. కాంట్రాక్టర్ నాణ్యత లోపాన్ని పసిగట్టిన జర్నలిస్టు వ్యక్తిపై దాడి చేసిన వ్యక్తులపై దాడి చేసిన వీడియో ఆధారంగా అటెంప్ట్ మర్డర్ సరైన కేసు నమోదు చేయకుండా దాడికి గురైన వ్యక్తిపై పోలీసు వ్యవస్థ తప్పుడు కేసు బనాయించడం నిరసిస్తూ ఆ కేసును వెంటనే తొలగించాలని దాడి చేసిన వ్యక్తిపై చట్టరీత్యా జర్నలిస్టు ఆక్ట్ ప్రకారం గా తగు చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ద్వారా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రాష్ట్ర స్థాయిలో ఉధృతంగా ఉద్యమ కార్యక్రమాలను చేపడతామని ఆయా శాఖల వారి కి జిల్లా కలెక్టర్, సిపి, డిసిపి, స్థానిక సీఐ, ఎస్ఐ, గార్లకు తెలియజేస్తున్నాం కార్యక్రమంలో అసోసియేషన్ వివిధ చానల్స్ సీఈఓ లు, రిపోర్టర్ లు పాల్గొన్నారు.

# మహిళా శక్తి అభివృద్ధి కే పెద్దపీట

రాష్ట్ర కార్మిక,గనుల భూగర్భ మంత్రి వివేక్ వెంకటస్వామి



జైపూర్ **మార్చి 11 (నిజం న్యూస్):** మహిళా సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.జైపూర్ మండలం ఇందారం గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,తహసిల్దార్ వనజా రెడ్డి,ఎంపీడీవో సత్యనారాయణ,డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి గ్రామైఖ్య సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం మహిళల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట,ముఖ్య ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ క్రమంలో 30 లక్షల రూపాయల వ్యయంతో 3 గ్రామైఖ్య సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.చెన్నూరు నియోజకవర్గంలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో 35 భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్,పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు,పెరటి కోళ్ల పెంపకం,ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి,బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు.రుణం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొంది తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.మహిళలు తాము చేపట్టిన వ్యాపారాలను క్రమ పద్ధతిలో నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రాయితీ గ్యాస్ సిలిండర్,గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.జైపూర్ మండలానికి 753 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 200 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉన్నాయని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులకు వచ్చే విడతలో అందించడం జరుగుతుందని తెలిపారు.15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని,భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.జైపూర్ మండలంలో చేపట్టిన 1 వెయ్యి 250 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని,ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోయిన పట్టాదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా దాదాపు 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలతో చెన్నూర్ నుండి హైదరాబాద్ వరకు బస్సు సర్వీసులను నిర్వహించడం జరుగుతుందని,అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని,ప్రజా సంక్షేమంలో భాగంగా గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు,అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పారిశుధ్యం,ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్,ఆరోగ్యం,అరైవ్ అలైవ్,సంక్షేమం,పిల్లల భద్రత,వ్యవసాయం,విద్య, యువత,మహిళలు,పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు,మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్ కార్పొరేటర్లు,కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మండలంలోని 39 మంది కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.నిరుపేద ఆడపడుచులకు వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని,మండలంలో ఇప్పటివరకు 375 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ..ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళలు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గ్రామపంచాయతీలలో కార్యాలయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళా సమాఖ్య భవనాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు చేపట్టడం జరుగుతుందని,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేయడం జరిగిందని,తద్వారా ప్రభుత్వ పాఠశాలలను 3 శాతం విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల మహిళలు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయడమైనది

# కవితక్క దీక్షకు తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మద్దతు..

-పేదల ఇల్లులు కూల్చడమే కాంగ్రెస్ ప్రజాపాలన నా..

-పేదల బ్రతుకులపై బుల్డోజర్లు పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. -

తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఆవేదన.



హుజురాబాద్ **మార్చి 11 (నిజం న్యూస్):** ప్రభుత్వము భూదాన భూములలో నివసిస్తున్న ఇల్లు లేని నిరుపేద ప్రజల ఇళ్లను అన్యాయంగా కూల్చేసి రాజకీయ బడా నాయకులకు ధార దత్తం చేయడం కోసమే స్థానిక జిల్లా కలెక్టర్ పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని, ఇట్టి విషయంపైన ఖమ్మంలో వెలుగుమట్ల ఇల్లు లేని పేద ప్రజల కోసం ప్రజాస్వామికంగా పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ని మరియు డాక్టర్ విశారదన్ మహారాజ్ ను పోలీసులు అరెస్టు చేయడానికి తమ సంఘం వ్యతిరేకిస్తుందని తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న తెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క ధైర్యానికి, నిబద్ధతకు మనమందరం సెల్యూట్ చేయాలన్నారు. అరెస్ట్ చేసినా వెనక్కి తగ్గను... బాధితులకు న్యాయం జరిగే వరకు నా దీక్ష ఆగదు అని కవితక్క చెప్పడం ఆమె ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. వెలుగుమట్లలో ఇళ్లు కూల్చేసి బాధితులను రోడ్డున పెట్టిన ప్రభుత్వం వెంటనే దిగివచ్చి అదే చోట వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలనీ, అలాగే ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారికి న్యాయం చేయాలన్నారు. కవితక్క పోరాటం ఒక వ్యక్తి కోసం కాదు... అది బాధితుల గుండె నొప్పి కోసం, వారి భవిష్యత్తు కోసం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలనీ, అప్పటివరకు ఈ పోరాటం ఆగదు, ఈ దీక్ష ఆగదు, న్యాయం జరిగే వరకు కవితక్క కు తెలంగాణ ఆదివాసి జాగృతి అండగా ఉంటుందని తెలియజేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి తమ సంఘం సిద్ధంగా ఉందని లోకిని రాజు పేర్కొన్నారు.

# హమాలి మహా గర్జన"ను జయప్రదం చేయాలి

తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నేడి వెంకట్ రెడ్డి

సిడబ్ల్యుసి గోదాం ఆవరణంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్ జిల్లా స్టాపర్ **మార్చి 11 (నిజం న్యూస్):** తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 15న హనుమకొండలో రాష్ట్ర బాధ్యులు గుంటి సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించనున్న "హమాలి మహా గర్జన" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నేడి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని గోదాం గడ్డ సిడబ్ల్యుసి గోదాం ఆవరణలో సంఘం నాయకులతో మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్లకు, రాజకీయాలకు అతీతంగా ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ హమాలి కార్మికుల పక్షాన కార్మిక హక్కుల సాధనకై గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తూ దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు సంక్షేమం కోసం ఈ మహా గర్జన కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు అయితే ప్రభుత్వం నుంచి అందుకు తగిన నిధులు సమకూర్చినట్లయితే హమాలీల కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని,హమాలీలకు తగిన వేతనాలు, భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.హమాలి కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపడాలంటే కార్మికులందరూ ఐక్యంగా ముందుకు లేని సాగాలని సూచించారు. మార్చ్ 15వ తేదీన కరీంనగర్ జిల్లాలోని హమాలి కార్మికులు, యూనియన్ లకు, పార్టీలకు అతీతంగా హమాలీ పని చేసే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా హనుమకొండ పట్టణంలోని కాళోజి కళాక్షేత్రం హయగ్రీవ చారి గ్రౌండ్ కు తరలి వెళ్లి హమాలి మహా గర్జన కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు జంగా సంపత్ యాదవ్, కామ భూమయ్య, కొమ్ము మధుకర్, సిడబ్ల్యుసి గోదాం హమాలి అధ్యక్షులు మెతుకు మల్లేశం, కొండపల్లి సత్యనారాయణ, మల్లికార్జున్, హమాలి కార్మికులు పాల్గొన్నారు.



# మార్చి 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల, **మార్చి 11 (నిజం న్యూస్):** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా మార్చి 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

## స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

ఎంపీఓ శ్రీపతి బాపూరావు



జైపూర్, **మార్చి 11 (నిజం న్యూస్):** జైపూర్ మండలంలోని ఇందారం,టేకుమట్ల,యెల్కంటి గ్రామపంచాయతీలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఎంపీఓ శ్రీపతి బాపూరావు,డిసి విద్యాసాగర్ తో కలిసి పర్యటించారు.గ్రామాల లోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల వద్ద జరుగుతున్నటువంటి క్లోరినేషన్,శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ..ప్రతి నెలలో 1, 11 ,21 తేదీలలో తప్పనిసరిగా నీటి ట్యాంకులను శుభ్రపరచాలని,ప్రతిరోజు త్రాగునీటిని క్లోరినేషన్ చేసిన తర్వాతనే గ్రామంలోని ఇళ్లకు స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,పైపులైన్లు,ట్యాంకులు మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని,రోడ్లు,కాలువలు శుభ్రపరిచి బ్లీచింగ్ చేయాలని,ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సుమన్,శ్రావణి,శ్రీనివాస్,గ్రామ ప్రజలు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టిపిపి లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ పర్యటన



జైపూర్ **మార్చి 11 (నిజం న్యూస్):** జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్ ) విశ్వ భూషణ్ పృష్టి బుధవారం పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం ఎస్టిపిపి ఎం.నరసింహారావు,జీఎం (పీసీఎస్) అండ్ ( ఓ అండ్ ఎం)ఎం.మదన్మోహన్ శాలువాతో సత్కరించి,పూల మొక్క బహుకరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న వివిధ కాంట్రాక్టు ఏజెన్సీలను పిలిచి వారి రికార్డులను తనిఖీ చేశారు.ప్రతి ఒక్క ఏజెన్సీ తమ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతినెలా ఏడవ తేదీ లోపల జీతాలు అందజేయాలని తెలియజేశారు.కార్మికుల సంరక్షణ బాధ్యతల్లో నిర్లక్ష్యం వహించకూడదని,వారి సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అలాగే ప్రతి కార్మికుడికి పిఎఫ్,ఈఎస్ఐ కూడా సకాలంలో అందజేయాలని తెలియజేశారు.అంతేకాకుండా నూతన కార్మిక చట్టాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎండి.యూసఫ్,డీజిఎం (సిఎస్ఐ) శివప్రసాద్,డీజిఎం( పర్సనల్) కిరణ్ బాబు,ఇతర అధికారులు,వివిధ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా ఎన్నుకోబడిన నరేందర్ రెడ్డికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపిన ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ **మార్చి 11 (నిజం న్యూస్):** ప్రతినిధి వి సురేష్ బాబు తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ వేం నరేందర్ రెడ్డికి ఈరోజు అయన నివాసంలో కలిసి హార్దిక శు భాకాంక్షలు తెలిపినారు. రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వాళ్లందరికి ధన్యవాదాలు తెలియజేసినారు.. ఎన్నుకోబడిన నరేందర్ రెడ్డికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపినారు. అనునిత్యం ప్రజల సావాసం కలిగి సమస్యలపై ప్రతి విషయంలో రాజ్యసభ సభ్యులు రాజ్యసభలో మాట్లాడేందుకు అవకాశం గొప్పదని ఆయన అన్నారు.. ప్రతి విషయాన్ని కూలంకశకనంగా మాట్లాడే భావాలు నరేందర్ రెడ్డి వద్ద ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి. ధన్యవాదాలు తెలిపినారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి ఐద్వా సుజాత డిమాండ్ ...

ఈరోజు నిజామాబాద్ జిల్లా నాగారంలో గౌషాల వద్ద కేంద్ర ప్రభుత్వం పెంచిన



తెలంగాణ గ్యాస్ ధరలను తగ్గించాలని కట్టెల పోయి తో నిరసన ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి బెజ్జం సుజాత మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన దేశ ప్రధాని మహిళలందరికీ గొప్ప బహుమతి ఇచ్చారు అదే గ్యాస్ ధర పెంచడం ఇప్పటికే చేసిన పనికి వేతనాలు లేక చేతినిండా కూలి పని దొరకక మధ్యతరగతి రెక్కాడితే కానీ డొక్క నిండని పేద ప్రజలకు బారాలు మోపడం సరికాదు అన్నారు. యుద్ధాల కారణంగా నిత్యవసర వంటగ్యాస్ ధరలు పెంచడం కాదు ఏం చేస్తే మధ్యతరగతి పేద కుటుంబాలకు భారం పడకుండా ఉంటుందో ఆలోచించి ప్రజల బారాన్ని తగ్గించే విధంగా కృషి చేయడం మానేసి ఏం చేస్తే మధ్యతరగతి నిరుపేదల నడ్డి విరగొట్టొచ్చు అని చూస్తూ బడ పెట్టుబడిదారుల పెత్తందారుల ఆదాయాలు పెంచే విధంగా లాభాలు వచ్చే విధంగా మన ప్రధాని కృషి చేస్తున్నారు అందుకే ఇప్పుడైనా పేద మధ్యతరగతి మహిళలు ఆలోచించి పెంచిన గ్యాస్ ధరలు నిత్యవసర ధరలకు తగ్గించడం కోసం ఐద్వా చేస్తున్న పోరాటాల్లో మహిళలు కలిసి రావాలన్నారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్రీదేవి సంగీత యశోద. స్థానికులు భారతమ్మ, విజయ, పంచు బాయ్, భాగ్య, దొందుబాయ్, అనిత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల లో 99 రోజుల ప్రజా పాలనా



**మార్చి 11 (నిజం న్యూస్):** తెలంగాణ ఆర్మూర్ పట్టణ కేంద్రం లో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల ఆర్మూర్ నందు ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తేదీ 11/3/2026 బుధవారం రోజున కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం, క్యాంపస్ ను పచ్చగా మరియు అందంగా మార్చడం, మొక్కలను నాటడం మరియు తరగతి గదులు, వసతి గృహాలను చక్కగా మరియు ఆకర్షణీయంగా కనిపించేలా చేయడం జరిగింది. క్యాంపస్ అంత కొత్త మొక్కలను నాటాము, విద్యార్థులు తరగతి గదులను మరియు వసతి గృహాలను పెయింటింగ్ ద్వారా అందముగా అలంకరించారు. చెత్తబుట్టలను ఉంచిన ప్రదేశాలను శుభ్రం చేయించి అందంగా అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏం. శిరీష, ఈ. సంధ్యా వాణి, ఉజ్మా నిషాత్ అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై సాంస్కృతిక సారధులచే కళా ప్రదర్శన



తిరుమలగిరి **మార్చి 11 (నిజం న్యూస్):** నాగారం మండలం పస్తాల గ్రామంలో బుధవారం నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రవేశపెట్టింది ఈ కార్యక్రమం పది వారాలపాటు గ్రామ అవార్డు సభలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రత గంజాయి డ్రగ్స్ నిర్మూలన ప్రజా సమస్యలు తెలుసుకొని పరస్కరించుకోవడం కోసం వారానికి ప్రత్యేక విభాగం కార్యక్రమాలపై వారోత్సవాలను ప్రభుత్వం చేపట్టింది సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్. టీం లీడర్ పల్లెల లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము తెలియజేశారు ఈ కార్యక్రమంలో 99 రోజులో సర్పంచి నుంచి ఎమ్మెల్యే ఎంపీ వరకు ప్రజాప్రతినిధులు అందరిని భాగస్వామ్యం మండల పట్టణ నియోజకవర్గ కేంద్రాలలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ అమలు కార్యక్రమాలను వివరించనుంది ఈ కార్యక్రమంలో సంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్. గ్రామ సర్పంచ్ బిక్కి శ్రీనివాస్. గ్రామ కార్యదర్శి శివకుమార్. జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము. గంట బిక్షపతి. గడ్డం ఉదయ్. పాక ఉపేందర్. మాజీ శంకర్. మద్దిరాల మంజుల. కుందమల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. సిరిపంగి రాధ.గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

